క్లుప్తంగా

'మీ విజ్జన్నను ఎమ్మెల్యేగా గెలిపించండి'



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రేవంత్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్‌: 'నవంబర్‌ 30న జరిగే ఎన్నికల్లో శాసనసభసభ్యుడిగా మీ విజ్జన్నను గెలిపించండి' అని పీసీసీ చీఫ్‌ రేవంత్‌రెడ్డి అన్నారు. అఖిల భారతయాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పెగడ రమేశ్‌యాదవ్‌తో పాటు రేగుంట అశోక్‌గౌడ్‌, మందల సత్యనారాయణరెడ్డి, కుమ్మరి రవి తదితరులను హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ విజయం ఖాయమని, అందుకనుగుణంగా బీఆర్‌ఎస్‌ పాలకుల అరాచకాలను వివరిస్తూ ప్రజల మద్దతు కూడగట్టాలని సూచించారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఫహీం, రాజయ్య, గంట రమేశ్‌, సతీశ్‌, అస్లాం ఉన్నారు.

పోలింగ్‌ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు



పోలింగ్‌ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

జూలపల్లి: నవంబర్‌ 30న జరిగే సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఓటును నిర్భయంగా వినియోగించుకునేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు సుల్తానాబాద్‌ సీఐ జగదీశ్‌ తెలిపారు. ఓటు వేసేందుకు ఏర్పాటు చేసిన పోలింగ్‌ కేంద్రాలను శనివారం ఆయన ఎస్సై వెంకటకృష్ణతో కలిసి పరిశీలించారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్‌ కేంద్రాల్లో సదుపాయాలను అడిగి తెలుగి తెలుసుకున్నారు. కరెంటు, ఫ్యాన్లు, తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీ తదితరాలను పరిశీలించారు.

ఆయిల్‌పామ్‌ సాగుపై అవగాహన

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఎగ్లాస్‌పూర్‌ గ్రామంలో శనివారం రైతులకు ఆయిల్‌పామ్‌ సాగుపై అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయాధికారి బూక్య రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతి ఎకరాకు 57 మొక్కలు నాటాలని, ప్రతి మొక్కకు రూ.20మాత్రమే చెల్లించి కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. డ్రిప్‌ ఏర్పాటు చేసుకునే ఎస్టీ రైతులకు ప్రభుత్వం వందశాతం రాయితీ కల్పిస్తోందని, బీసీలకు 90% రాయితీ ఇస్తుందని వివరించారు. ఆయిల్‌పామ్‌ సాగు చేసే రైతులకు ఏడాది తర్వాత ప్రతి ఎకరాకు పెట్టుబడి ప్రోత్సాం కింద రూ.4,200 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రైతులు సాగు చేసుకుంటే లాభాలు గడించవచ్చని, నష్టాలు తక్కువగా ఉంటూ నిరంతరంగా దిగుబడి పొందే అవకాశం ఉంటుందన్నారు. అవగాహన సదస్సులో ఉప సర్పంచ్‌ బర్పటి లక్ష్మి, ఏఈవో డి.రమేశ్‌కుమార్‌, తిరుమల ఆయిల్‌ కంపెనీ ఫీల్డ్‌ అసిస్టెంట్‌ ప్రశాంత్‌ పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల రికార్డులు తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

జూలపల్లి: మండలవ్యాప్తంగా ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించిన రికార్డులను అధికారులు శనివారం తనిఖీ చేపట్టారు. 19 నెలల క్రితం నుంచి గ్రామాల్లో చేసిన పలు రకాల పనులకు సంబంధించిన ఎస్టిమేట్లు, ఎంబీ రికార్డులను ఎస్సార్పీ సాయిలు ఆధ్వర్యంలో పరిశీలించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సార్పీ సాయిలు మాట్లాడుతూ రికార్డులను సామాజిక తనిఖీ వేదికలో వెల్లడించనున్నట్లు చెప్పారు. తనిఖీల్లో డీఆర్‌పీలు కుమార్‌, కె.రమేశ్‌, జె.రమేశ్‌, ఏపీవో సదానందం, ఫీల్డ్‌ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు



కాల్వశ్రీరాంపూర్‌: అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సీపీ ఆదేశాల మేరకు పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్‌– సుల్తానాబాద్‌ దారిలో ఓ వాహనం తనిఖీ చేయగా అందులో రూ.2లక్షల నగదు లభించింది. పోస్టాఫీస్‌నకు చెందిన డాక్యుమెంట్లు చూపించడంతో వదిలి వేశామని ఎస్సై శ్రీనివాస్‌ తెలిపారు.

ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



కళాజాత ప్రదర్శన నిర్వహిస్తున్న కళాకారులు

ఎలిగేడు: ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరుతూ మండల కేంద్రంతోపాటు సుల్తాన్‌పూర్‌లో నిర్వహించిన కళాజాత ప్రదర్శన ఆకట్టుకుంది. సాంస్కృతిక సారథి, రాష్ట్ర కళాబృందం, కలెక్టర్‌, పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్‌ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. భారత ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటుహక్కును ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా వినియోగిచుకునేలా భారత ఎన్నికల కమిషన్‌ అవకాశం కల్పించిందని కళాకారులు వివరించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ శైలజ, కార్యదర్శి సౌమ్య, కళాకారులు కోంద్ర వెంకన్నగౌడ్‌, మల్లేశ్‌, వేల్పుల సుధీర్‌కుమార్‌, స్నేహలత, రేణుక, సునీత, రాజన్న, శ్రీనివాస్‌, శ్రావణ్‌ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్‌: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉంచిన సీఎం కేసీఆర్‌కే మరోసారి పాలించే అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే దాసరి మనోహరరెడ్డి కోరారు. పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్‌, కొత్తపల్లి గ్రామాల్లో శనివారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెసోళ్లు కేవలం అధికార దాహంతోనే ముందుకు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. సర్పంచ్‌ మానస, నాయకులు సంపత్‌, ధర్మపురి, లచ్చయ్య, రాయమల్లు, లక్ష్మణ్‌, శ్రీనివాస్‌, కొమురయ్య, రవి, రాకేశ్‌, పోచమల్లు, అనిల్‌ పాల్గొన్నారు.

మూడోసారి బీఆర్‌ఎస్‌ జెండా ఎగురవేయాలి

ఎలిగేడు: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌ జెండా మూడోసారి ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్‌ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. సుల్తాన్‌పూర్‌ గ్రామానికి చెందిన యూత్‌ కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు, ఎమ్‌ఎస్‌ఎఫ్‌ జిల్లా అధ్యక్షుడు గోష్కి శంకర్‌తోపాటు గోష్కి లచ్చయ్య, కవ్వంపల్లి లస్మయ్య, రాయపాక దుర్గయ్య, బెజ్జంకి రవి, గోష్కి రాజయ్య, గోష్కి స్వామి, జంగం శంకరయ్య రాయపాక శ్రీనివాస్‌, లాలపల్లికి చెందిన కాంగ్రెస్‌ మాజీ సర్పంచ్‌ మల్లేశం, హన్మంతు, లస్మయ్య, గుడుగుల రాజేశం, చిన్న రాజేశం, హన్మయ్య, నారాయణపూర్‌ గ్రామ వాల్మీకి శ్రీనివాస్‌, రాజయ్య శనివారం కాంగ్రెస్‌ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిచారు. ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, యూత్‌ అధ్యక్షుడు కప్పల ప్రవీణ్‌, నాయకులు కవ్వంపల్లి బాపయ్య, కనుకుంట్ల చంద్రయ్య, గోష్కి తిరుపతి, బద్దం తిరుపతిరెడ్డి, భూసారపు రమేశ్‌, గుడుగుల సతీశ్‌, సదానందం పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

ఓదెల: ఓదెల నుంచి పలువురు నాయకులు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పెద్దపల్లి క్యాంపు కార్యాలయంలో శనివారం ఓదెల గ్రామానికి చెందిన నాయకులు బియ్యాల ఐలయ్య, తీగల సదానందం, ముద్దసాని చేరాలు, ఎంబాడి పోశాలు, ముద్దసాని రాజయ్య, దిడ్డిగి శంకరయ్య, రాంనేని తిరుపతి, రాందేవి, స్వామి, రాంనేని శ్రీనివాస్‌, కొమురయ్య, దొంగరి రాకాశ్‌, శ్రీనివాస్‌ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

'సత్తెన్న ఉన్నడు.. సమస్యలు తీరుస్తడు'



మాట్లాడుతున్న సోమారపు సత్యనారాయణ

జ్యోతినగర్‌: 'మీకు సత్తెన్న ఉన్నడు.. సమస్యలు తీరుస్తడు' అని రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. శనివారం ఐదో డివిజన్‌ మల్కాపూర్‌, రామయ్యపల్లె, నర్రాశాలపల్లెలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. నాయకులు భరత్‌గౌడ్‌, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పట్టున్న అభ్యర్థిని గెలిపించండి..

రామగుండం: రైతాంగానికి సాగు నీరందించడంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ విఫలమయ్యారని సోమారపు సత్యనారాయణ ఆరోపించారు. శనివారం అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి, లంబాడితండా, మర్రిపల్లి గ్రామాల్లో పర్యటించగా ప్రజల నుంచి ఆదరణ లభించింది. రాబోయే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నెల రోజుల్లోనే ఎత్తిపోతలను పూర్తి చేయించి రైతాంగానికి మూడు పంటలకు సాగు నీరందిస్తానన్నారు. బోడకుంట సుభాష్‌, సోమారపు లావణ్య, ధర్ని సంజీవ్‌, దుర్గం రామకృష్ణ, లగిశెట్టి మొగిలి, అనిల్‌, వరప్రసాద్‌ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు మద్దతివ్వాలి



ప్రచారం చేస్తున్న ఎంపీపీ బాలాజీరావు

సుల్తానాబాద్‌రూరల్‌: సుల్తానాబాద్‌ మండలంలోని గొల్లపల్లి, కాట్నపల్లి, నారాయణరావుపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ శనివారం ఎంపీపీ బాలాజీరావుతో పాటు నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం బీఆర్‌ఎస్‌ ప్రభుత్వంతోనే సాధ్యమని, బీఆర్‌ఎస్‌ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి మూడోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ బండారి రమేశ్‌, పార్టీ మండల అధ్యక్షుడు ప్రేమ్‌చందర్‌, నాయకు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో శ్రీధర్‌బాబు

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన ముకాస నాయకులు, మాజీ సర్పంచ్‌ దేవ రామస్వామి, సీనియర్‌ బీఆర్‌ఎస్‌ నాయకులు, రెడ్డి సంఘం నాయకులు గంట తిరుపతిరెడ్డి, పాల్తెం సత్యనారాయణ యాదవ్‌ కాంగ్రెస్‌లో చేరారు. కాగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామశాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య, నాయకులు అనవేని శ్రీనివాస్‌, నాంసాని సందీప్‌, అనవేని మెగిళి, చొప్పరి రాయమల్లు, జంగిలి తిరుపతి, మెట్టు ప్రభాకర్‌, కంది మహేశ్‌ ఉన్నారు.

కమాన్‌పూర్‌: కమాన్‌పూర్‌ పీఏసీఎస్‌ చైర్మన్‌ ఇనగంటి భాస్కర్‌రావు ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంతో శనివారం రాత్రి కాంగ్రెస్‌లో చేరారు. కాగా శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మండలంలోని జూలపల్లి, ముల్కలపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు.

మహిళలకు బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం పెద్దపీట



మాట్లాడుతున్న మూల విజయారెడ్డి

జ్యోతినగర్‌: మహిళలకు బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం పెద్దపీట వేసిందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి అన్నారు. ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్‌లో శనివారం పట్టణ మహిళా ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల ఆత్మగౌరవాన్ని కేసీఆర్‌ నిలబెట్టారని కొనియాడారు. ఆడపిల్ల వివాహానికి కల్యాణలక్ష్మి ద్వారా రూ.లక్ష సాయం అందిస్తున్న ప్రభుత్వం దేశంలో కేవలం రాష్ట్రమే అన్నారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. రానున్న ఎన్నికలలో రామగుండం అభ్యర్థి కోరుకంటి చందర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, కుమ్మరి శ్రీనివాస్‌, ఎన్వీ రమణారెడ్డి, నాయకురాలు గోలివాడ చంద్రకళ పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలపై ఇంటింటి ప్రచారం

రామగిరి: మండలంలోని బుధవారంపేటలో కాంగ్రెస్‌ ఆధ్వర్యంలో శనివారం గ్యారంటీ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబును గెలిపించాలని ప్రజలను కోరారు. సర్పంచ్‌ దేవునూరి రజిత, మండల అధ్యక్షుడు రోడ్డ బాపు, బీసీ సెల్‌ మండల అధ్యక్షుడు సదానందం పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ బీసీకి సీఎం పదవి ప్రకటించడం అభినందనీయం

మంథని: రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న బహుజనులకు సముచిత స్థానం కల్పించే విధంగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బీసీని సీఎం అభ్యర్థిగా ప్రకటించడం అభినందనీమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్‌ అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో అగ్రవర్ణాల పెత్తనం ఉన్న తరుణంలో బీజేపీ బహుజన కులాలకు సంబంధించిన వ్యక్తిని సీఎం చేయదలచి ఆ విషయాన్ని ఎన్నికల ముందుగా ప్రకటించడం పార్టీ ధైర్యానికి నిదర్శనమన్నారు.

✦ బీఆర్‌ఎస్‌కే మళ్లీ అవకాశం ఇవ్వాలి

పెద్దపల్లిరూరల్‌: రాబోయే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న బీఆర్‌ఎస్‌ పార్టీకే మళ్లీ అవకాశమివ్వాలని ఎంపీపీ బండారి స్రవంతి కోరారు. పెద్దపల్లి మండలం హన్మంతునిపేట గ్రామంలో శనివారం ప్రచారం చేశారు. సర్పంచ్‌ తీగల సదయ్య, నాయకులు కనకయ్య, ధర్మపురి, కిట్టు, నగేశ్‌, జ్యోతి, శ్రీనివాస్‌, బయ్య కొమురయ్య, రమేశ్‌ పాల్గొన్నారు.

✦ పీఏసీఎస్‌ చైర్మన్‌ రాజీనామా చేయాలి

కమాన్‌పూర్‌: కమాన్‌పూర్‌ పీఏసీఎస్‌ చైర్మన్‌ ఇనగంటి భాస్కర్‌రావు తక్షణమే పదవికి రాజీనామా చేయాలని మాజీ జెడ్పీటీసీ మేకల సంపత్‌యాదవ్‌ డిమాండ్‌ చేశారు. మండలంలోని నాగారం గ్రామంలో శనివారం బీఆర్‌ఎస్‌ చేపట్టిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. పార్టీతో చైర్మన్‌ పదవి చేపట్టిన భాస్కర్‌రావు తన కాంట్రాక్టుల కోసం కాంగ్రెస్‌ చూపించిన డబ్బులకు ఆశపడి కాంగ్రెస్‌లో చేరాడని ఆరోపించారు.

✦ పిచ్చిమొక్కల తొలగింపు

సుల్తానాబాద్‌: సుల్తానాబాద్‌లోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం, డీఈ కార్యాలయం ఎదుట పిచ్చిమొక్కలు ఉండడంతో ఇబ్బంది పడుతున్నారు. శనివారం ట్రాక్టర్‌ సహకారంతో పిచ్చిమొక్కలను తొలగించారు.

✦ అల్పాహారంపై పేరెంట్స్‌ సంతృప్తి

రామగుండం: రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్‌ 6వ తేదీన ప్రతిష్టాత్మకంగా పైలెట్‌ ప్రాజెక్టు కింద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో సీఎం అల్పాహార పథకం ప్రారంభించారు. కాగా శనివారం పట్టణంలోని మండల పరిషత్‌ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్‌ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పేరెంట్స్‌ అల్పాహార పథకంపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు హెచ్‌ఎం తెలిపారు.

✦ మహర్షి వాల్మీకి జయంతి

ఎలిగేడు: మండల కేంద్రంలో వాల్మీకిబోయ కమ్యూనిటీ భవనంలో శ్రీమహర్షి వాల్మీకి జయంతి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. వాల్మీకిబోయ సంఘం జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్‌, మండల అధ్యక్షుడు ముత్కెల మల్లేశం, ఉపాధ్యక్షులు బలంతుల ఎల్లయ్య, భోగి శ్రీనివాస్‌, ప్రధాన కార్యదర్శులు భోగి సతీశ్‌, కుడుదుల తిరుపతి, కోశాధికారి సప్పల సురేశ్‌, సంఘం నాయకులు పాల్గొన్నారు.

✦ అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

రామగిరి: మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే అభ్యర్థి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్‌ అన్నారు. శనివారం సెంటినరీకాలనీ శ్రీపాదభవన్‌లో మండల అధ్యక్షుడు రోడ్డ బాపు అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తిరుపతియాదవ్‌ మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ 26న మహాముత్తారంలో బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే అభ్యర్థి చిన్న పిల్లలతో పాటలు పాడించడం సరికాదన్నారు. ఎన్నికల వేళ చిన్న పిల్లలను ఊసిగొల్పే ప్రయత్నాలు చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీటీసీలు చిందం మహేశ్‌, కొప్పుల గణపతి, కొట్టె సందీప్‌, నాయకులు ముస్త్యాల శ్రీనివాస్‌, కోట రవీందర్‌రెడ్డి, మహేశ్వర్‌రావు, కాటం సత్యం, గాజుల శ్రీనివాస్‌, సిద్దం రాంనారాయణ, అసం రాజు, జంగిలి తిరుపతి పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌ కుటుంబానికి ఆపన్నహస్తం



చెక్కును అందజేస్తున్న ఫొటోగ్రాఫర్స్‌

కమాన్‌పూర్‌: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్‌ రాసకొండ ప్రేమ్‌సాగర్‌ ఇటీవల క్యాన్సర్‌ వాధితో మృతి చెందారు. కాగా జిల్లా, మండల ఫొటో, వీడియోగ్రాఫర్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర కుటుంబ భరోసా పథకం ద్వారా ప్రేమ్‌సాగర్‌ కుటుంబ సభ్యులకు రూ.లక్ష50వేల విలువ గల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డి భాస్కర్‌, ప్రధాన కార్యదర్శి పోగుల విజయకుమార్‌, వనపర్తి శ్రీనివాస్‌, డీ.వీ.ఆర్‌, తులసి, కొండి అనిల్‌, వడ్లకొండ తిరుపతిగౌడ్‌, తోట శ్రీనివాస్‌, జంగిలి పోశాలు పాల్గొన్నారు.

మొసలి కన్నీళ్లకు మోసపోవద్దు



ప్రజా అంకిత యాత్రలో మాట్లాడుతున్న చందర్‌

గోదావరిఖని: దొంగమాటలు, మొసలి కన్నీళ్లకు మోసపోవద్దని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ అన్నారు. నగరంలోని 32, 43, 45, 46, 48వ డివిజన్‌లో శనివారం రాత్రి నిర్వహించిన ప్రజా అంకితయాత్రలో ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి మాట్లాడారు. 2001 నుంచి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న తనపై 125 కేసులు ఉన్నాయని, 45 రోజుల జైలు జీవితం గడిపానన్నారు. నాలుగున్నర ఏళ్లకాలంలో దాదాపు రూ.350కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. అందుబాటులో సరైన వైద్య పరీక్షలు, చికిత్సలేక తన జీవిత భాగస్వామిని కోల్పోయానని, ఆ పరిస్థితి మరే కుటుంబానికి రావద్దని జిల్లా కేంద్రం కాకపోయినా గోదావరిఖనిలో మెడికల్‌ కళాశాలను మంజూరు చేయించానన్నారు. రాబోయే ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. నగర మేయర్‌ బంగి అనిల్‌కుమార్‌, నాయకులు పొన్నం విద్య, లక్ష్మణ్‌గౌడ్‌, కౌశిక్‌ హరి, తానిపర్తి గోపాల్‌రావు, సింహాచలం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యం



పార్టీలో చేరిన వారితో మక్కాన్‌సింగ్‌

పాలకుర్తి: రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని, కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యమని, డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ రాజ్‌ఠాకూర్‌ కోరారు. పాలకుర్తి మండలం వేంనూర్‌, గుడిపల్లి గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్‌ నాయకులు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. కాగా ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్‌ పాలనలో కేసీఆర్‌ కుటుంబం బాగుపడిందే తప్ప సామాన్య మానవుడికి ఒరిగిందేమీ లేదని ఆరోపించారు. దళితబంధు, బీసీబంధు, మైనార్టీ బంధు పేరుతో అన్నివర్గాల ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో అన్నివర్గాల ప్రజల కోసం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. దాదాపు 20ఏళ్లుగా ప్రజాక్షేత్రంలో సమస్యలపై పోరాడుతున్న తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్‌, ఉమ్మడి పాలకుర్తి మాజీ సర్పంచ్‌ పర్వవేని శ్రీనివాస్‌, బీసీ సెల్‌ మండలాధ్యక్షుడు వైద్య నరేశ్‌, తోట ప్రశాంత్‌, ఖూంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

రామగుండం: కార్పొరేషన్‌ ఒకటో డివిజన్‌ పరిధిలోని పాములపేట, అబాది రామగుండం తదితర గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన వందలాది మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు శనివారం డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ కార్యకర్త పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు హరిప్రసాద్‌, బొద్దుల శంకర్‌, సాదు రమేశ్‌, నామాల కుమార్‌, ఓదెల రాజమౌళి, సలీంబేగ్‌, ఇసంపెల్లి అంజులు, మహ్మద్‌, సింగం కిరణ్‌కుమార్‌గౌడ్‌ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర పథకాలు దేశంలోనే నంబర్‌వన్‌



ప్రచారంలో దాసరి ప్రశాంత్‌రెడ్డి

ఓదెల: సీఎం కేసీఆర్‌ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో నెంబర్‌వన్‌గా నిలిచాయని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని శానగొండలో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్నిరంగాల్లో అభివృద్ధిలో పెద్దపల్లి ముందంజలో ఉందన్నారు. నియోజకవర్గం నుంచి అన్ని మండల కేంద్రాలకు డబుల్‌రోడ్డు సౌకర్యం, సాగునీరు, తాగునీరు, వాగులపై వంతెనల నిర్మాణం జరిగాయన్నారు. ఓట్ల కోసం మాయమాటలతో వచ్చే కాంగ్రెస్‌ నాయకులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. పెద్దపల్లిలో బీఆర్‌ఎస్‌ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ప్రచారంలో రైతు సమన్వయ సమితి మండల చైర్మన్‌ కావటి రాజు, సర్పంచు గుంటి శ్రీలత, ఎంపీటీసీ జీల రాజేశ్వరి తిరుపతి పాల్గొన్నారు.

పేదల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్‌ రావాలి

సుల్తానాబాద్‌: పేదల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్‌ అభ్యర్థి విజయ రమణారావు గెలవాలని రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావాలని మున్సిపల్‌ వైస్‌ చైర్‌పర్సన్‌ బిరుదు సమత అన్నారు. పట్టణంలోని తొమ్మిదో వార్డులో శనివారం ప్రచారం చేశారు. ఇంటింటా గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఏ ఒక్క పథకం అమలు కాలేదని ఆరోపించారు. కాంగ్రెస్‌ అధికారంలోకి రాగానే ఎన్నికల హామీని అమలు చేస్తామని చెప్పారు. శ్రీనివాస్‌, రఫీక్‌, శ్రీనివాస్‌, ప్రభాకర్‌, అన్నయ్యగౌడ్‌, కిషోర్‌, రాజలింగం, తిరుపతి, రాజయ్య, రాజు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



ప్రచారం చేస్తున్న దాసరి పుష్పలత

సుల్తానాబాద్‌: రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే సతీమణి దాసరి పుష్పలత అన్నారు. సుల్తానాబాద్‌ పట్టణంలోని 9, 10వ వార్డుల్లో శనివారం బీఆర్‌ఎస్‌ అభ్యర్థి దాసరి మనోహర్‌ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇమామ్‌లకు గౌరవ వేతనంతో పాటు, దర్గాలకు, ఖబరస్తాన్‌లకు నిధులు కేటాయించి వారి అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. సుల్తానాబాద్‌ అన్నిరకాలుగా అభివృద్ధి చెందుతోందని, భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేసేందుకు ఓటర్లు సహకరించాలని కోరారురు. కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పథకాల అమలులో బీఆర్‌ఎస్‌ విఫలం



మాట్లాడుతున్న రవీందర్‌, హన్మాన్‌రెడ్డి

రామగుండం: సంక్షేమ పథకాల పంపిణీకి కాంగ్రెస్‌ అడ్డుపడదని, పథకాల అమలులో బీఆర్‌ఎస్‌ పూర్తిగా విఫలమైందని పార్టీ అంతర్గాం మండల ప్రధాన కార్యదర్శి ఇండిబిల్లి రవీందర్‌, ఇన్‌చార్జి పెంద్రు హన్మాన్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు శనివారం ప్రెస్‌భవన్‌లో వారు విలేకరులతో మాట్లాడరు. , కాంగ్రెస్‌ ఎదుగుదలను ఓర్వలేక, అవగాహన లోపంతో రేవంత్‌, ఉత్తమ్‌ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్నారన్నారు. దిష్టిబొమ్మల దహనంతో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నప్పటికీ పోలీసులు, ఎన్నికల కమిషన్‌ బీఆర్‌ఎస్‌పై ప్రేక్షక పాత్ర వహించడం సరికాదన్నారు. కాంగ్రెస్‌ ప్రతినిధులు ఒల్లెపు స్వామి, ఆవుల గోపాల్‌యాదవ్‌, అంగోతు సూరినాయక్‌, గజ్జెల నాగరాజు, ఇండిబిల్లి విజయ్‌, బాణాల రాములు, ఆలకుంట సంజీవ్‌, రామకృష్ణ, కాంపెల్లి సంతోష్‌, చింతల నర్సయ్య, ప్రవీణ్‌ పాల్గొన్నారు.